మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 2 అక్టోబరు 2024 పేజీలు 8

# ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, డబల్ బెడ్ రూమ్, ధాన్యం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందుకోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అర్బన్, ఒక రూరల్ ప్రాంతాన్ని ఎంచుకుని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి పారదర్శకంగా కుటుంబ డిజిటల్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 3 నుంచి 7 వ తేదీ వరకు అయిదు రోజుల పాటు పైలెట్ ప్రాజెక్టు చేపట్టే ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు అందరూ సమ్మతిస్తే ఫోటో తీయాలని, అది ఒక ఆప్షన్ గా మాత్రమే ఉండాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక అర్బన్, ఒక రూరల్ ప్రాంతాలను ప్రాతిపదికగా ఎంపిక చేసుకుని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన 238 ప్రాంతాల్లో బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. డిజిటల్ కార్డుల కోసం చేపడుతున్న పైలెట్ ప్రాజెక్టు ద్వారా వెల్లడయ్యే అనుభవాల ఆధారంగా సానుకూల, ప్రతికూల అంశాలపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కావున అధికారులందరూ ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ప్రక్రియకు సంబంధించి ఒక అర్బన్, ఒక రూరల్ ప్రాతిపదికన ప్రాంతాల ఎంపిక చేయాలని అధికారులు కు జిల్లా కలెక్టర్ల కు వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియ, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, పై జిల్లాలోని దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి అన్ని విధాల అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి కి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులుతో మాట్లాడుతూ.. నాగర్‌కర్నూలు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే కుటుంబ డిజిటల్ కార్డుల గుర్తింపు కార్డులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. ప్రతినియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న లేఔట్ ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం విధించిన గడువులోగా సజావుగా పూర్తయ్యే అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఆ దిశా గా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని, దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందు అవి ప్రైవేటు స్థలమేనా.. లేక ప్ర భుత్వ స్థలమా అనేది నిర్ధారించుకోవాలని, త్వరతిగతిన పూర్తి చెయ్యాలి అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిపిఓ రామ్మోహన్రావు, నాలుగు నియోజకవర్గాల ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న పనులు, వాటి పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా, జి ప్లస్ వన్ నిర్మాణం పూర్తి చేయాలని, తరగతి గదులు, ల్యాబ్‌లు మొదలైన విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశిలించారు. పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అంతకు ముందు పాత ఎస్పీ కార్యాలయం, గంజిపేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నర్సింగ్ కళాశాలను సందర్శించి, అన్ని తరగతులు,



ల్యాబ్‌లు పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నారని, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరాల విద్యార్థులు పాత ఎస్పీ కార్యాలయంలో ఉంటుండగా, మొదటి సంవత్సరం విద్యార్థులు గంజిపేటలో ఉంటున్నారని ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి, వారికి మెరుగైన మిగతా 2లో

ఒక రాష్ట్రం ఓకే గుర్తింపు కై పైలెట్ ప్రాజెక్టు క్రింద

# నియోజకవర్గంలో ఒక గ్రామ పంచాయతీని ఎంపిక చేయాలి

- అక్టోబర్ 10 నాటికి పూర్తి వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలి
- ఆర్‌డిఓ స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలీ
- మహిళలను కుటుంబ యజమానిగా గుర్తించాలి
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతి కుమారి



**వనపర్తి ప్రతినిది మేజర్‌న్యూస్:** ఒక రాష్ట్రం ఒక గుర్తింపు కార్డు జారీకై పైలట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గం నుండి ఒక గ్రామ పంచాయతీ, ఒక మున్సిపల్ వార్డులో కుటుంబ సభ్యుల వివరాల సేకరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం హైదారాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి ఒక గుర్తింపు నెంబరు ఇచ్చి కుటుంబంలోని సభ్యులకు వ్యక్తిగత గుర్తింపు నెంబరుతో కార్డు జారి చేయాల్సి ఉంటుంది. కుటుంబ సభ్యుల వివరాలు పకడ్బందీగా సేకరించి తప్పులు లేకుండా నిర్ణీత ప్రోఫార్మాలో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ 3 నుండి 8వ తేది వరకు వివరాల సేకరణ పూర్తి చేసి అక్టోబర్ 10 న నివేదిక పంపించాల్సిందిగా సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలు నమోదు ప్రక్రియను పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్డీఓ స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని , పైలెట్ ప్రాజెక్టు పూర్తి అయ్యాక రాష్ట్రంలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు కార్డు జారీ చేసేందుకు కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. కుటుంబంలో పెద్ద వయస్సు కలిగిన మహిళను కుటుంబ యజమానిగా గుర్తించాల్సి ఉంటుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి నివేదికను గురువారం లోపు పంపించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష నిర్వహిస్తూ ఇప్పటివరకు 5 శాతం పూర్తి కాలేదని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిబంధనల మేరకు ఉన్న లే ఔట్లు, ప్లాట్లను త్వరగా రెగ్యులరెట్కజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఎల్.ఆర్.ఎస్ రెగ్యులైజేశన్ కు కమిటీలు తయారు చేయడం జరిగిందని వారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా నుండి రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒక రాష్ట్రం ఒక కార్డు కార్యక్రమాన్ని జిల్లాలో నిబంధనల మేరకు వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులను ఆదరించడం కుటుంబ సభ్యుల బాధ్యత : జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ ,సంక్షేమం తో పాటు వారిని ఆదరించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో మహిళా,శిశు ,వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యం రెండో బాల్యం లాంటిదని,పిల్లల తో సమానంగా వయో వృద్ధులను కూడా కుటుంబ సభ్యులు జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరపున వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు హెల్త్ క్యాంపులు,గ్రాండ్ పేరెంట్స్ డే ను పాఠశాలలు, ఆంగన్ వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్( రెవెన్యూ) మోహన్ రావు మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ కు అర్.డి. ఓ ట్రిబ్యునల్,అప్పీల్ కు కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదనపు ఎస్.పి.రాములు మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణ కు పోలీస్ శాఖ తరపున అండగా ఉంటామని,వారికి భద్రతా పరంగా ఏ సమస్య ఎదురైనా 100 కు ఫోన్ చేస్తే పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆస్తులు,భూముల పట్ల మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వయో వృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ వెల్ నెస్ సెంటర్ ప్రస్తుతం పై ఫ్లోర్ లోఉన్న పాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో ఉందని,లిఫ్ట్ సౌకర్యం లేక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని,అక్కడి నుండి డి. ఈ. ఓ కార్యాలయం కు తరలించాలని అన్నారు.సమావేశం అనంతరం ఉత్తమ సేవలు అందించిన పది మంది వృద్ధులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. .ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.పద్మ, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా ,డి.అర్.డి. ఓ నర్సింహులు,పశు వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ మధు సూదన్,సీనియర్ సిటిజన్ వెల్ ఫేర్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు, కార్యదర్శి నాగ భూషణం,పెన్ష నర్ అసోసియేషన్ అధ్యక్షులు సాయి గౌడ్, వయో వృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు నాగేంద్ర స్వామి, జడ్చర్ల సీనియర్ సిటిజన్ వెల్ ఫేర్ ఫోరం నయీ మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల పనులను త్వరగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వసతులు కల్పించేందుకు ప్రిన్సిపాల్, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను వివరించారు.కొత్త ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం కొద్ది నెలల్లో పూర్తవుతుందని, అప్పుటి వరకు కొత్త బ్యాచ్ నర్సింగ్ విద్యార్థులకు గంజిపేటలో తాత్కాలికంగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నిర్మాణం పూర్తయ్యాక అన్ని మౌలిక వసతులతో కూడిన కొత్త ప్రాంగణానికి విద్యార్థులను తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతమ్మ ,టి. జి ఎం ఎస్ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ సురేష్, ఎ.ఈ రహీముద్దీన్, కళాశాల సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను బాధ్యతతో చూసుకోవాలి : ఎస్సై ఆర్ శేఖర్

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోనీ %బాజ% కమ్యూనిటీ భవనంలో మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల వృద్ధుల సంఘం అధ్యక్షులు జి.మోషే మండల సోషల్ వర్కర్ ఎస్.శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఆర్‌శేఖర్ విఐపి సంస్థ జిల్లా అధ్యక్షులు శర్మ హాజరై మాట్లాడారు. అనంతరం గ్రామంలోని 80 సంవత్సరాలకు పైగా ఉన్న వృద్ధులను ముఖ్య అతిథూలను సన్మానించారు. సభకు హాజరైన వారికి స్వీట్స్,పండ్లు పంపిణీ చేశారు. ఎంపీఓ అనిల్ కుమార్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ విఐపి సంస్థ సెక్రెటరీ వెంకట్రామ్ రెడ్డి జిల్లా అహ్మదియా ముస్లిం సంఘం అధ్యక్షులు వజీర్ బాబు మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్ దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మండల వృద్ధుల కమిటీ సెక్రెటరీ శివయ్య సీనియర్ సిటిజెన్ నజీర్ అహ్మద్ విఐపి వెంకట్రాం రెడ్డి, అహ్మడియా ముస్లిం జమాత్ మౌలిశాబ్ ఎస్.కె. బాషారాత్ ,పూజారి చంద్ర శేఖర్ జి. అబ్రహం,బి అబ్రహం ఎం.కె విజయ్, హుస్సేన్, ఎర్ర కిష్టన్న, జి.నెహెమియా, జి.వినయ్, గ్రామంలోని వృద్దులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాలలో రెండో ర్యాంకు సాధించిన కొమ్ము రమేష్ ని సన్మానించిననాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలానికి చెందిన కొమ్ము రమేష్ డీఎస్సీ ఫలితాలలో జిల్లా రెండో ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ మంగళవారం సాయంత్రం కొమ్ము రమేష్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ తెలకపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ గతంలో గురుకుల ఫలితాలలో టీజీటీ ఆంగ్లంలో ఉద్యోగం సాధించి ప్రస్తుతం తెలకపల్లి జ్యోతిబా గురుకుల పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్ గా పని చేస్తూ,నిన్న వచ్చిన డీఎస్సీ ఫలితాలను జిల్లాలో రెండవ ర్యాంకు సాధించడం గ్రామ ప్రజలందరికీ గర్వకారమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్,సురేష్, సందీప్, శ్రీకాంత్, షణ్ముఖ్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## మండలవిద్యాధి కారులకు ఆత్మీయ వీడ్కోలు ఆహ్వాన కార్యక్రమం

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** 18 సంవత్సరాల సుదీర్ఘకాలం చిన్న చింతకుంట ఎంఈఓ గా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసినబదిలీల్లో భాగంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అర్బన్ మండలానికి బదిలీ కాబడినటువంటి ఎంఈఓ ఏ .లక్ష్మణ్ సింగ్ సీ సీ కుంట మండల%శీ% తరపున ఘనంగా ఆత్మీయ వీడుకోలు పలకడం జరిగింది. అదేవిధంగా నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించి పి మురళీకృష్ణ ఎంఈఓ (ఎఫ్ఎసి) సిసికుంట సాదరంగా ఆహ్వానం పలుకుతూ మండల ఉపాధ్యాయ బృందం, ఉపాధ్యాయ సంఘాలు ఎంఆర్సి బృందం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇట్టి కార్యక్రమంలో సుదీర్ఘ కాలం సీసీ కుంట మండలంతో ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను లక్ష్మణ్ సింగ్ సమావేశంలో వ్యక్తపరిచాడు. ఏ లక్ష్మణ్ సింగ్ ఎంఈఓ మండల ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లు ఘనంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి మురళీకృష్ణ మండలంలోని ఉపాధ్యాయు లు అందరూ విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని కోరారు. ఇట్టి సమావేశంలో సిఎం వి మాధవి లత జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి అరుణ, జయంతి, రాఘవేందర్, శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి, గంగయ్య, ఖాజామైను ద్దీన్, ముక్తార్ నాగరాజు, ఉమాదేవి, నేపాల్ రవికుమార్, విజయ్ సింహ, ప్రవీణ్, మజర్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమము

**నర్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గ్రామ నీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు మోటర్ మరియు స్టాటర్ గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో, మిషన్ భగీరథ డిఈ మాట్లాడుతు మోటార్ రన్నింగ్ విషయంలో త్రీఫేస్ కరంటు సరిగ్గ ఉండ లేదా స్టాటర్లో ఏమైనా శబ్దలు వస్తున్నాయా అనే విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మోటార్లో లేక పుంపులో సౌండ్స్ వస్తుంటే మెకానిక్ కు చూపించాలి, తొందరపడి మోటర్ రన్నింగ్ చేయడం వలన మోటర్ కాలిపోయే అవకాశం ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంకా మూడు రోజులు పలు అంశాలపై శిక్షణ ఉంటుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా అన్ని గ్రామాల నీటి సహాయకులు ట్రైనింగ్ అఫ్ ట్రైనర్ కార్యక్రమనికి హాజరు కావాలని కోరారు ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ రాఘవేందర్, జెటీఓ అశోక్, ట్రైనర్ రాఘవేందర్, అన్ని గ్రామాల నీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగు పూలతో బతుకమ్మలను తయారుచేసి కళాశాలలో ప్రతిష్టించి ఆటపాటలతో విద్యార్థులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలతో అలరించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, వారితో కలిసి విద్యార్థుల ఉత్తేజపరిచారు. అనంతరం ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ స్త్రీ గొప్పతనానికి బతుకమ్మ ప్రతిక అని మన సంస్కృతిని ఇనుమడింపచేసే ఇలాంటి పండగలను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.










**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సుజాత మోడల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి పూజలు నిర్వహించి, బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం బతుకమ్మను దుందుభి వాగులో వదిలారు. ఈ సందర్భంగా ఆనందోత్సాహాలతో బతుకమ్మ పాటలు పాడుతూ ముత్యాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ శివప్రసాద్, పాఠశాల డైరెక్టర్ సువర్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

**మాగనూరు :** మండల కేంద్రంలో పతిభ విద్యానికేతన్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ముందుగానే జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, కరస్పాండెంట్ మధుసూదన్ ,వనేష్ ,నర్సింలు, గణేష్ ,ఏసు ,సంధ్య, లక్ష్మి, భారతి, భవాని ,మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి, ఖాన్ దోడ్డి, ప్రాథమిక,ఉన్నత ప్రభుత్వ పాఠశాలతో పాటు ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు వై.జనార్ధన్ రెడ్డి, మాధవి, కుర్మయా, శ్రీనివాసులు,మీనా కుమారి, సదానంద్, సూరేష్, రమణ, రాధారాణి, లక్ష్మీనారాయణ,శివయోగి, మహేశ్వరి, నరేందర్, నర్సింహులు, రమేష్,ఉష, ఖాసీం ఆలీ, నాగేష్ ,జిందప్ప,రీయాజ్,మారెప్ప, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ హై స్కూల్ లో కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ అధ్వర్యంలో మంగళవారం తీరోక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి తీరోక్క పూలతో రకరకాల ఆకృతులతో బతుకమ్మలను పేర్చి పూజలు చేసి దర్శించుకున్నారు. బతుకమ్మ లో చూట్టు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంతో ఆడి పాడారు. పాఠశాల ఆవరణలో పూలతో పండుగ వాతావరణం నెలకొంది. పండుగ 9 రోజుల పాటు జరుపుకుంటారని పండుగ వృత్తాంతం విద్యార్థులకు కరస్పాండెంట్ వివరించారు. ఆనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్థానిక సన్ షైన్ స్కూల్ నందు మంగళవారం రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి ప్రిన్సిపాల్ సాధన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు.

**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గీతం స్కూల్ లో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మలకు కరస్పాండెంట్ పల్లవి చేశారు.అనంతరం బాలికలు బతుకమ్మల చుట్టూ బతుకమ్మ ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకున్నారు కార్యక్రమంలో పాఠ శాల విద్యార్థులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు అందంగా అలంకరించిన బతుకమ్మల ముందు బతుకమ్మ పాటలతో బొడ్డెమ్మలు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. లాల్ కోట చౌరస్తాలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు తిరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి బతకమ్మ బొడ్డెమ్మలతో విద్యార్థులు సంబరాలను జరుపుకున్నారు.అనంతరం బండరపల్లిలోని ఊక చెట్టు వాగులోని గంగమ్మ ఒడిలోకి బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## బిజెపి విధానాలను ప్రతిఘటించాలి : ఏచూరి సంస్కరణ సభలో పలువురు వక్తల పిలుపు



**పాలమూరు మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలు పక్కకు పెట్టి హిందుత్వ విధానాలు అమలు చేసేందుకు ఒకే దేశం ఒకే ఓకే ఎన్నిక అనే సిద్ధాంతం ముందుకు తెస్తున్న బిజెపి విధానాలను ప్రజలంతా ప్రతిఘటించాలని సిపిఎం మాజీ ఎంపీ కేంద్ర కమిటీ సభ్యులు మధు, మాజీ ఎమ్మెల్సీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. లౌకిక, ప్రజాస్వామ్యం స్వావలంబన, సామాజిక న్యాయం, రాష్ట్రాల అధికారాలు వంటి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్లో నిర్వహించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభకు వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లిం, క్రైస్తవుల, మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తుందని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఏర్పాటు చేసిన రిజర్వేషన్లు ఎత్తి వేసేందుకు విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించే అవకాశం ఉన్న పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ ప్రపంచ రాజకీయ వేత్తల్లో గొప్ప మేధావి, ప్రజా రాజకీయ నాయకుడే తత్వవేత్త,వేదాలు, సంగీతం వంటి అంశాల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని కొనియాడారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జేపీఎంసీ చైర్మన్ రవికుమార్ తోపాటు ప్రముఖ న్యాయవాది బెక్కం జనార్ధన్, సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి, ప్రస్తుత జిల్లా కార్యదరర్సులు కాందా ల రామకృష్ణ, బాలకిషన్, సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్, సిపిఎం సీనియర్ నాయకులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కి ల్లే గోపాల్, కురుమూర్తి, జిల్లా కార్యదర్శి వర సభ్యులుపద్మ,చంద్రకాంత్, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, విద్యార్థి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి జీవితం పై ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆశన్న కళాకారులతో కలిసి పాడిన పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## దేవి దివ్య శరన్నవరాత్రి ఉత్సవ పుస్తక ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో దేవి దివ్య శరన్నవరాత్రి ఉత్సవ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల మూడు నుండి 13 వరకు దేవి నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. పది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు సహకరించే దాతలు, కార్యక్రమాల వివరములు పుస్తకంలో పొందు పరచడం జరుగుతుందని రమేష్ బాబు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు నారాయణ రాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం ప్రసాద్, సంబు ముత్యాలు, వాస శేఖర్, జూలూరి వీరేష్, దుగ్గి వెంకటేష్, కంది ప్రవీణ్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ళ పల్లి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, గుగ్గిళ్ల శంకర్, పోల సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయమే చిన్నారికి ఆశీర్వాదం




**మదనాపురం మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో తిరుమలయాపల్లి గ్రామానికి చెందిన విలేకరి రవి కూతురుకు ప్యాంక్రియాస్ అనేది పొత్తికడుపులో కనిపించే ఒక అవయవం. ప్యాంక్రియాస్ లో రాళ్లు ఉండడంతో కడుపు నొప్పి బాధ పడుతూన్నదని ఈ చిన్నారి తల్లిదండ్రులు రవి మనిషా వాపోతున్నారు.విలేకరి రవికి తన చేతిలో చిల్లి గవ్వలేక కూతురి ఆరోగ్యం కోసం తపన పడుతున్న విలేకరి రవి దాతలు తరపున తోచిన సాయం చేసి 8 ఏళ్ల ఈ చిన్నారి నిండు నూరేళ్లు జీవించడానికి మీ వంతుగా తోచిన ఆర్థిక చేయండి అన్ని కోరుతున్నారు.దాతలు ముందుకొచ్చి ఈ చిరు సాయమే ఈ చిన్నారిని చిరంజీవిని చేస్తుందనే విషయం మరవొద్దని అంటున్నారు.అతని దగ్గర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం వుండడంతో గీతిక దేవి తల్లిదండ్రులు ఇప్పటికే వాళ్ళ దగ్గరున్న డబ్బుతోపాటు, బంధుమిత్రులు సాయంగా చేసిన మొత్తం కలిపి చికిత్స కోసం ఖర్చు చేశారు. ఆపరేషన్ కోసం మరో రూ.3 లక్షలు ఖర్చు చేయాలంటే ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు.జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న పరిస్థితులకు,యాజమాన్యాల నుండి జీతభత్యాలు లేకపోయినా, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ,నిత్యం వార్తల సేకరణలో పడి, పోటీ ప్రపంచంలో అలుపెరుగని పని చేస్తూ, జర్నలిస్టులు తమ తమ ఆరోగ్యాలపై వెనుదిరిగి చూసుకోలేక అనారోగ్యం పరిస్థితిలో తన కూతురికి ఆర్థిక సాయం చేయాలని ఎదురుచూస్తున్నారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన వ్యవసాయ శాఖ ఏఈఓలు



**అయిజ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే క్లస్టర్ మొత్తం ఒక ఏఈఓ చేయటం కష్టతరమైనది కావున ఇట్టి డిసిఎస్ (డిజిటల్ క్రాఫ్ట్ సర్వే) సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులుకి సమస్యలు విన్నవించినా ఇంకా పరిష్కారం చూపకుండా, ఏఈఓ లపై డిసిఎస్ సర్వే కొరకు ఒత్తిడి తీసుకొస్తునందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసయ విస్తరణ అధికారుల రాష్ట్ర వ్యవసాయ శాఖ జేఏసీ ఐకాస పిలుపు మేరకు ఈరోజు ఐజ మండలం లోని ఏఈఓలు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరవడం జరిగింది. అలాగే జోగులాంబ గద్వాల్ జిల్లాలో అన్ని మండలాల్లో కూడా ఈ విధంగా నిరసన లో పాల్గొన్నారు అని జిల్లా ఏఈఓ సంఘం అధ్యక్షులు లోకరాజు అన్నారు. మా యొక్క విన్నపం ప్రభుత్వ పెద్దలు ఆలోచించి ఈ డిసిఎస్ (డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ) వెసులుబాటు కల్పించాలని కోరారు.

## సెలవు దినాల్లో తరగతులు నిర్వహించరాదు - ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలలు సెలవు దినాల్లో తరగతులు నిర్వహించరాదని గద్వాల ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్లు, ప్రధానోపా ధ్యాయులు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని రకాల ప్రభుత్వ సెలవు దినాలలో కచ్చితంగా పాఠశాలలు మూసివేయాలని ఆదేశించారు. 9వ తరగతి, పదవ తరగతి విద్యార్థుల అనే సాకుతో పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లో తెరవరాదని, ప్రభుత్వం ఏ తరగతి వారికి కూడా ప్రభుత్వ సెలవు దినాలలో పాఠశాలలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వలేదన్నారు. అందరు కూడా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

# వనపర్తి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు

**- ఉమ్మడి జిల్లాలో ఒకరూలు...వనపర్తికి మరో రూలా.. - కొరవడిన కలెక్టర్ పర్యవేక్షణ**

**- పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం...**

**- బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం రవాణా టెండర్లు కేటాయిస్తున్నారని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆరోపించారు మంగళవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం రవాణా కొరకు టెండర్లు ఆహ్వానించిందని, అయితే కొన్ని కారణాల వల్ల జిల్లాలోని కొత్తకోట, పెబ్బేరు సెక్టారుకు సంబంధించిన టెండర్లు రద్దు చేసి మళ్లీ రీ టెండర్లకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దీనికి సంబంధించి కొత్తకోట సెక్టారుకు 2, పెబ్బేరు సెక్టారుకు 3 దాఖలు కాగా మంగళవారం వాటిని ఓపెన్ చేశారన్నారు. నిబంధనల ప్రకారం దాఖలు చేసిన వాహనాలకు సంబంధించిన పత్రాలను అడిషనల్ కలెక్టర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు సమక్షంలో రోడ్డు రవాణా అధికారి పరిశీలించాలన్నారు. కానీ ఫారం %దీ% 24 కు సంబంధించిన కొన్ని పత్రాలు నాగర్ కర్నూలు జిల్లా ఆర్టీవో ముద్ర వేసి ఇచ్చారని, కానీ సంతకం లేదన్న కారణంతో వనపర్తి ఆర్టీవో అభిప్రాయం తీసుకోకుండానే జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ పెబ్బేరు ,కొత్తకోట సెక్టార్లకు సంబంధించిన ఒక్కో టెండర్ ఫారం రద్దు చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూలు, కల్వకుర్తి, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన పత్రాలు సమర్పిస్తే అక్కడ ఆమోదించారని, వనపర్తి జిల్లాలో మాత్రం ఎందుకు రద్దుచేశారో చెప్పాలన్నారు. కీలకమైన శాఖలపై కలెక్టర్ పర్యవేక్షణ కొరవడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా కొన్ని శాఖల అధికారులు మాత్రం బిఆర్ఎస్ నాయకుల ఒత్తిడికి తలొగ్గి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్,మహిందర్ నాయుడు, శివ గౌడ్, మ్యాదరి రాజు, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్లవెల్లి భరత్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్,తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలి : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్స్ యొక్క సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్. రమేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్‌ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించగా ఆటో డ్రైవర్స్ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నావని ఆయన ఆందోళన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్స్ కు ప్రతి ఏటా 12 వేల రూపాయలను ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని తక్షణమే ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్స్ కు డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని, ఆటో డ్రైవర్ కు జీవిత బీమా సౌకర్యం ను కల్పించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు ఆటో డ్రైవర్లు మృతిచెందితే వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, అలాగే సహజ మరణం చెందితే 5 లక్షల ఇన్సూరెన్స్ ను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిస్సార్, ఉపాధ్యక్షులుగా రాము, ప్రధాన కార్యదర్శిగా ఎస్. రఘు, కోశాధికారిగా వెంకీ, సహాయ కార్యదర్శులుగా రమేష్, కమిటీ సభ్యులుగా ఓం పల్లి నాగరాజు, వినోద్, ఖతాల్, రాజు, 9 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## ఐజలో 500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అయిజ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం క్రింద రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకంలో భాగంగా ఐజ మున్సిపాలిటీ నందు 19వ వార్డు మరియు 11వ వార్డు నందు గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో తెలంగాణలో రాచరిక పాలన పోయి ప్రజాపాలన వచ్చిందని ఇట్టి పాలనను ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని, త్వరలో రేషన్ కార్డులు కూడా మంజూరు అవుతున్నందున ఎవరైతే ప్రస్తుతం పథకాలు రాక దూరంగా ఉన్నారో వారు ఈ రేషన్ కార్డు మంజూరుల తర్వాత మిగతా పథకాలు అన్నిటినీ అందుకుంటారని ప్రజాపాలనలో ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, ఐజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, ఐజ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉప్పరి బసవరాజు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు శాలి ఫైల్ మాన్, తెలుగు బీసన్న, భీమన్న, తెలుగు రాముడు, చిన్న కృష్ణ, భీమయ్య చారి, తాయప్ప మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఐజ ఎంఈఓ రాములు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండలం నందు మంగళవారం రోజున ఎమ్మార్సీ లో ప్రైవేట్ పాఠశాలల యజమానులతో ఎంఈఓ రాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ పాఠశాలలకు పలు సూచనలు ఇచ్చారు ముఖ్యంగా ప్రజల నుండి ఎంఈఓ కు అందిన వినతుల ప్రకారం పాఠశాలల్లో సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థులు సరైన ఆటపాటలను అందుకోలేక వారి జీవితం పై ప్రభావం చూపుతుందని ఇటువంటిది పాఠశాలలో పునరావతం కాకూడదని పలు సూచనలు చేశారు. సూచనలలో భాగంగా రెండవ శనివారం, ఆదివారం మరియు సాధారణ సెలవుల్లో మాత్రమే కాక దసరా సెలవులు సంక్రాంతి సెలవుల్లో , వేసవి సెలవుల్లో పాఠశాలల్లో ఎలాంటి తరగతులు నిర్వహించ రాదని , అలాగే విద్యార్థులకు పాఠశాలల్లో గాలి దారాళంగా వస్తువు వెలుతురు ఉండే సరిపడ విశాలమైన తరగతి గదులు ఉండాలి , ఫ్యాన్స్ లైట్స్ , తరగతి గదిలో కచ్చితంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రధానోపాధ్యాయుల గది, సిబ్బంది గది, విద్యార్థులకు మరియు సిబ్బందికి మరుగుదొడ్లు, తాగడానికి వాటర్ ఇలా అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలని యాజమాన్యులను హెచ్చరించారు, ముఖ్యంగా బస్సు డ్రైవర్స్ కచ్చితంగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉంది ఉన్నవారే వాహనాలను నడపాలని వాహనాలకు రెగ్యులర్ చెకప్ లు చేయించు ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులకు ఒత్తిడి లేని తరగతులు బోధన జరగాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు పాఠశాలల యాజమాన్యులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

## పరిశుభ్రతతోనే రోగాల నివారణ సాధ్యం : కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తోనే రోగాలనివారణ సాధ్యమని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛత ఈ సేవ2024 కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థలో అధ్యాపకులు విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. విద్యాసంస్థ ప్రాంగణంలో గ్రామంలోని రోడ్ల కిరువైపులా ఉన్న చెత్తను తొలగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వచ్ఛ దానం పచ్చదనాన్ని పెంపొందిస్తూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రిన్సిపల్స్ మర్యాద ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిజిఎస్ఎస్‌కు ఎంపికైన విద్యార్థినీలు

### - అభినందించిన భారతి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ భారతి టాలెంట్ స్కూల్ విద్యార్థినీలు పల్లెపాగ శ్రావ్య,అక్కల శ్రీనిజ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యారు.మంగళవారం నాడు పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఖాజా మైనద్దీన్ ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి వారిని అభినందించి మాట్లాడారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలలో ప్రతిభను కనపరచి హాకింపేటలో రాష్ట్ర స్థాయి ఆటలో ఆడారని గుర్తు చేశారు.కోచ్ ల సమక్షంలో అత్యంత రూపకల్పనలో ఏర్పాటు చేసిన ఈవెంట్స్ లలో కూడా ఉత్తమ ప్రతిభను కనపరచి జిల్లాలోనే ఐదు మంది బాలబాలికల్లో దుప్పల్లి గ్రామ భారతి టాలెంట్ స్కూల్ విద్యార్థినీలు ఉండటం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్రంలో హకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ మూడు చోట్ల ఉన్న స్పోర్ట్స్ పాఠశాలలలో మన పాఠశాల బాలికలకు హకింపేట స్పోర్ట్స్ స్కూల్‌లో సీట్లు దక్కడం హర్షణీయం అని కొనియాడారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రజియా బేగం, సత్యావతమ్మ, అలివేలు, మమత, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించడం లింగాలకు గర్వకారణం

### - పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి



**లింగాల, మేజర్ న్యూస్:** డీఎస్సీ ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించి మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల కు కీర్తిని తీసుకొని వచ్చిన ఆఫ్రిన్ జాబిన్ నల్లమల ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. డీఎస్సీ ఫలితాల్లో మెరుగైన రీతిలో రాణించి ఉర్దూ మాధ్యమంలో స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లాలో మొదటి ర్యాంకును సాధించిన ఆఫ్రిన్ జాబిన్ ను మంగళవారం ఆమె స్వగృహంలో ఘనంగా సన్మానించారు. కాంట్రాక్టు పిఈటిగా పనిచేస్తున్న అబ్దుల్లా సతీమణి ఆఫ్రిన్ జామిన్ భర్త మార్గదర్శకంలో నడుస్తూ కుటుంబ సభ్యుల నమ్మకాన్ని నిలబెడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొందాలని పట్టుదలతో చదివి జిల్లా మొదటి ర్యాంకు సాధించి మహిళా లోకానికి ఆదర్శనీయంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, జిలాని, సర్దార్, బారి, ఖలీల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, హై స్కూల్ కమిటీ అధ్యక్షురాలు పోల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షర సత్య పై అవగాహన సదస్సు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షర సత్య పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాసనల్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఎర్రవల్లి మండలంలోని వల్లూరు గ్రామంలో ఏర్పాటు చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ వారణాసి రంజిత్ హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ బ్యాంకు అందించే వివిధ రకాల సేవలు సౌకర్యాల గురించి వివరించారు మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన అర్హులైన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు అలాగే బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే నమ్మి ఓటీపీలు చెప్పవద్దన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ గౌతంరెడ్డి నరేష్ రెడ్డి బ్యాంక్ మేనేజర్ రాఘవేందర్ రెడ్డి సాయి కుమార్ కళాబృందం పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన. కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కోయిల్ సాగర్ గ్రామానికి చెందిన హరిజన్ ఎల్లమ్మ అనారోగ్యంతో మరణించిన సందర్భంగా మంగళవారం నాడు కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం. అందించిన.జీకేఆర్ ఫౌండేషన్ అధినేత జి కోన రాజశేఖర్ ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ కథలయ్యా రామస్వామి చిన్న కాజా పాషా వెంకటయ్య నరసింహ బాలప్ప వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య అంటే పెత్తర అమావాస్య ఏమిటో తెలుసా



**ధరూర్ మేజర్ న్యూస్:** జ్యోతిష్య శాస్త్ర ప్రకారం భాద్రపద మాసంలో వచ్చేటువటవంటి అమావాస్యను మహాలయ అమావాస్య పెత్తర అమావాస్య అంటారు. ఈ మహాలయ అమావాస్య రోజు పితృ దేవతల ఋణం తీర్చుకోవడానికి చాలా ప్రాధాన్యమైనది. మహాలయం అమావాస్య దీనినే పెత్తర్ల అమావాస్య ప్రత్యేకత ఏమిటంటే.. ఏ వ్యక్తి అయినా చనిపోయినా.. వారు ఏ తిథిలో చనిపోయారో తెలియకపోతే.. వారు గతించిన సంవత్సంలో.. చనిపోయిన తిథిలో శ్రాద్ధకర్మలు చేయలేని వారు.. కేవలం మహాలయ అమావాస్యరోజున వారికి శ్రాద్ధకర్మలు నిర్వర్తిస్తారు. అలా చేసిన వారికి పితృదేవతల ఆశీస్సులు కలిగి.. శుభ ఫలితాలు పొందుతారు. ప్రతీ మానవుడు సంవత్సరంలో మొత్తం ప్రతి అమావాస్యయందు గతించిన పితృ దేవతలకు తర్పణం వదలాలి. అలా వదలలేనటువంటివారు.. మహాలయ అమామాస్య రోజు గనుక పితృ దేవతలకు తర్పణాలు వదిలితే సంవత్సరం మొత్తం ఫలితం లభిస్తుంది పురాణాల ప్రకారం ఏ వ్యక్తి అయినా తమ జీవితంలో మూడు ఋణాలు ఖచ్చితంగా తీర్చుకోవాలి. దైవ ఋణం, ఋషి ఋణం, పితృ ఋణం. సనాతన ధర్మం ప్రకారం దేవతల ఆరాధనకు ఎంత ఫలితం లభిస్తుందో దానికంటే 10 రెట్లు పుణ్యఫలం భాద్రపద మాసంలో చేసేటువంటి పితృ దేవతల ఆరాధనకు ఫలితం లభిస్తుంది.పితృ దేవత ఆరాధన అనగా మన 7 తరాలలో గతించినటువంటి తల్లిదండ్రులు, తాతముత్తాతలు, బంధువులు, గురువులు వీరి కోసం వదిలేటటువంటి తర్పణాలు, శ్రాద్ధకర్మలు, చేసేటువంటి దానాలు అని అర్థం. ఏ వ్యక్తి అయినా సరే గతించినటువంటి వారికి సంవత్సరానికి ఒకసారి ఆ గతించిన తిథి రోజున శ్రాద్ధకర్మలు నిర్వర్తించాలి. అలా శ్రాద్ధకర్మలు ఆ సంవత్సరంలో ఆ తిథిలో జరపని పక్షంలో.. భాద్రపదమాసంలో కృష్ణపక్షంలో (పితృ పక్షంలో) వచ్చేటువంటి తిథియందు ఆ శ్రాద్ధకర్మలు నిర్వర్తించినట్లయితే సంవత్సరంలో చేసేటటువంటి ఫలితం వారికి లభించును. యుద్ధంలో చనిపోయినటువంటివారికి.. యాత్రలో చనిపోయినటువంటివారికి.. అలాగే ప్రయాణములలో యాక్సిడెంటులలో చనిపోయిన వారికి.. కరోనా వంటి మహమ్మారితో చనిపోయినటువంటి వారికి.. ఏ సమయంలో చనిపోయారో తెలియనటువంటి వారికి.. భాద్రపద మాసంలో వచ్చేటువంటి పితృ పక్షంలో, మహాలయ అమావాస్యలో వారికి శ్రాద్ధకర్మ నిర్వహించడం ఉత్తమమైనది. పితృ ఋణాలు ఏ వ్యక్తి అయినా ఉంచుకోకూడదని శాస్త్ర వచనము. పితృ ఋణాలు కనుక ఉంటే.. ఆ ఇంట్లో మానసిక అశాంతి, కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని పూర్వీకులు చెప్తున్నారు. శ్రాద్ధకర్మలు చేసి తర్పణాలు విడిచి పెట్టినటువంటి వారు పితృ దేవతలు ఆశీస్సులతో ఉత్తమ ఫలితాలు పొంది.. సుఖసౌఖ్యములు పొందుతారని పురాణాలు తెలియచేసాయి.

## మంత్రి దామోదం రాజనర్సింహ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఉల్లంగుండ్ల రాజు



**లింగాల, మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల అటవీ ప్రాంతంలో మంగళవారం పర్య టించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహను నేషనల్ ట్రైబల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కృషితో నల్లమల ప్రాంతానికి పర్యాటక శోభ తీసుకొని రావడానికి ప్రభుత్వం చర్యలకు పూనుకుందని, గిరిజనులకు జీవనోపాధి కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. నల్లమల ప్రాంతంలోని ప్రసిద్ధి చెందిన ప్రాంతాలను సందర్శించడానికి, వన్యప్రాణులను తిలకించడానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన జంగల్ సఫారీ మూడు నెలల విరామం తర్వాత మంత్రివర్యులు ప్రారంభించారని గుర్తుచేశారు. వైద్య వృత్తికి వన్నె తెస్తూ నల్లమల ప్రాంతంలో నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలను చేస్తున్న ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా నల్లమల ప్రాంతంలోని సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతున్నదని వివరించారు.

## పేద విద్యార్థుల చదువులకు అండగా ఉండడమే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయం

### - టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**వెల్దండ. మేజర్ న్యూస్:** పేద విద్యార్థుల చదువులకు అండగా ఉండడమే ఐక్యత ఫౌండేషన్ ధ్యేయమని టాస్క్ సి ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు నిర్వహించిన కృతజ్ఞత సభకు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత అధ్యాపక బృందం టాస్క్ సిఓఓ రాఘవేందర్ రెడ్డికి పూలమాలలు శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్ల మరమ్మత్తు చేయించడం అభినందనీయమని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో నెలకొన్న మరిన్ని సమస్యలు పరిష్కరించే దిశగా ఐక్యత ఫౌండేషన్ కృషి చేయాలని పాఠశాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం భాగస్వాములు కావాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాఘవేందర్ రెడ్డి పిలుపుమేరకం బిజినపల్లి గ్రామానికి చెందిన రాములు అనే విద్యార్థిని తండ్రి రూ. 5 వేల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి . ఫౌండేషన్ నాయకులు రమేష్ .మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మనసు, సమాజం స్వచ్ఛంగా ఉండాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు




**నాగర్‌కర్నూల్ ,మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ ఆశించిన స్వచ్ఛభారత్ కల సాకారం కావాలంటే సమాజంతో పాటు ప్రతీ వ్యక్తి మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కోర్టు నుంచి ర్యాలీగా బయలుదేరి మునిసిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కలలు కన్న భారత దేశాన్ని ముందుకు సాగి పోవాలంటే యువత ముందు ఉండాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పై దృష్టి పెట్టాలని కోరారు. కేవలం ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతీరోజు స్వచ్ఛత కోసం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మిగతా న్యాయమూర్తులతో కలిసి శుభ్రం చేశారు. సినియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ ప్రజలందరూ మహాత్మా గాంధీజీ ఆదర్శంగా తీసుకొని, ముందుకు పోతే దేశం ప్రపంచ దేశాల మన భారత దేశం ఒక మోడల్ దేశం అవుతుందని ఆమె తెలిపారు. న్యాయమూర్తులు సబిత, మౌనిక, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయుటీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షునిగా మే రెడ్డి బౌద్ధారెడ్డి : ప్రధాన కార్యదర్శిగా సూర చంద్రశేఖర్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పిఆర్‌టియుటిఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా వనపర్తి జిల్లా నూతన కమిటీ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు పెరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించగా భారీ మెజార్టీతో జిల్లా అధ్యక్షులు మేరెడ్డి బౌద్ధరెడ్డి గెలుపొందగా, జిల్లా ప్రధాన కార్యదర్శి గా సూర చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. వారి తో పాటు మిగితా సంఘం సభ్యులు ఎన్నిక అయ్యారు.వీరిని రాష్ట్ర శాఖ అభినందించారు.





## రెవిన్యూలో పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తాం : తహసిల్దార్ జి. రవికుమార్



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలోని పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కారం చేసేందుకు ఏర్పాటు చేసామని తహసిల్దార్ జి. రవికుమార్ తెలిపారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఓటర్ నమోదు, సవరణలు చేసేందుకు బిఎల్‌ఓలు బూత్ స్థాయిలో ఇంటింటికి తిరిగి ఓటర్ల తప్పొప్పులను సవరణ చేయుచున్నారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకుల కొత్త పేర్ల నమోదును చేయుచున్నారని తెలిపారు. ఫామ్ 6 ప్రకారం కొత్త ఓటరు నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ప్రకారం ఓటర్ జాబితాలో మరణించిన వారి పేర్లు, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. ఫామ్ 8 ప్రకారం ఓటర్ జాబితాలో తప్పొప్పులను, ఫోటో, ఇంటి అడ్రస్ ల మార్పులు చేసుకునేందుకు ఓటర్లకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఓటర్లందరూ బిఎల్‌ఓ లకు సహకరించి ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సవరించుకోవాలని ఆయన కోరారు.

## ఉపకార వేతనములకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరం గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన ఎస్సీ విద్యార్థిని/విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డి.సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నూతన విధివిధానాలను "ఈ పాస్" వెబ్సైట్‌లో మార్పు చేసినట్లు తెలిపారు. మొదటగా విద్యార్థి ఇంటర్నెట్‌లో ఎస్ఎస్సి, ఆధార్ కార్డు వివరాలతో తాత్కాలిక ఈ-పాస్ ఐడి 12 అంకెలతో ఇవ్వబడుతుందని, ఎస్ ఎస్ సి మెమొలో ఉన్న వివరాలు ఆధార్ వివరాలకు సరిగ్గా లేని పిదప దగ్గరలో ఉన్న మీ సేవ కేంద్రాల్లో ఆధార్ వివరాలు సరి చేసుకోవాలని అన్నారు. తదుపరి ఈ -పాస్ ఐడి నెంబర్ తో దగ్గరలోని మీసేవ కేంద్రం వద్ద బయోమెట్రిక్ వేయవలసి ఉంటుందని, బయోమెట్రిక్ అనంతరం విద్యార్థి ఇంటర్నెట్ సెంటర్ ను సంప్రదించి పూర్తిస్థాయిలో నమోదు పూర్తి చేసి తర్వాత సంబంధిత కళాశాలలో సమర్పించాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్ మరియు యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థులకు నమోదు ప్రక్రియ పైన అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

## సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రం నందు డీఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి ఆదేశాలను సారంగా సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ప్రతి ఇంటికి ఏసియం పౌడర్ తో స్ప్రే చెయ్యడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుప్రవేజర్ అశోక్ కుమార్ బ్రీడింగ్ చెక్కర్ శివ కుమార్, ఆశలు విజయలక్ష్మి, పద్మ, అనురాధ, చంద్రకళ, నర్సింగమ్మ గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీ ప్రభుత్వం అధికారులు నిలబెట్టుకోవాలి

### - నూరీ మజీదుకు కేటాయించిన స్థలాన్ని స్వాధీనపర్చాలి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బి.ఆర్.ఎస్ మైనారిటీ సెల్. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వనపర్తి చిరకాలవాంఛ అయిన రోడ్ల విస్తరణ ప్రజలను ఒప్పించి దిగ్విజయంగా పూర్తి చేసారని రోడ్డు వెంబడి ఉన్న నివాసగృహాలకు నష్టపరిహారంగా డబల్ బెడ్ రూమ్స్ కేటాయించారని టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు మంగళవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు మాట్లాడుతూ తాత్కాలికంగా కిరాయి ఉన్న కొందరికి సొంత నిధులతో వారికి ఇంటి అద్దె ఇచ్చారని. రోడ్ల మీద ఉన్న మజీద్,ఆలయాలు,తదితరులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు ఇప్పించారని తెలిపారు. అందులో భాగంగానే నూరీ మజీద్ దగ్గర కోల్పోయిన షాప్ లకు ప్రత్యామ్నాయంగా పంచాయత్ కార్యాలయం ఆవరణలో 20ఐ20 స్థలం మున్సిపల్ తీర్మానంతో పాటు అప్పటి కలెక్టర్ ప్రొసీడింగ్ కూడా ఇవ్వడం జరిగిందని. అట్టి స్థలం ముస్లిం మైనార్టీలకు ఇవ్వడానికి నేటి ప్రభుత్వం నిరాకరించడాన్ని బి.ఆర్.ఎస్ మైనారిటీ సెల్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. కాబట్టి వెంటనే గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ పత్రికా సమావేశంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహేబ్ హుస్సేన్,మున్సిపల్‌కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, స్టార్. రహీమ్, సయ్యద్. జమీల్, ఎం.డి.గౌస్, వహీద్, ఆరీఫ్, %శా.ఖ%.పాషా, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఓసిలో ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమానికి కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి వయో వృద్ధుల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించిన 26వ తేదీన ఆర్డీఓ కార్యాలయంలో వయో వృద్ధుల హక్కుల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. 27న మారథాన్ వాక్, 28 న ఆర్డీఓ కార్యాలయంలో సర్పంచులు, వయో వృద్ధులకు వారికి ఉన్న హక్కులు చట్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 30 వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పెద్దలను గౌరవించే సంస్కార కార్యక్రమం తో పాటు ఈ వారం రోజుల్లో చేస్, వయో వృద్ధులకు చేస్, క్యారం బోర్డు వంటి ఆటల్లో పోటీలు నిర్వహించారు. అనంతరం సమాజంలో సామాజిక సేవలు అందిస్తున్న వయో వృద్ధులకు శాలువాలతో సన్మానం చేశారు. చేస్, క్యారమ్ బోర్డులో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. సామాజిక సేవలకు గుర్తింపుగా పి. నరసింహా గౌడ్, వి. సలేశ్వరం , కే. నాగన్న, జి. రాములు, బి. లచ్చన్న, సింగమలాలు, బి. రామిరెడ్డి, జి. చంద్రయ్య, రాంభూపాల్ శెట్టి, బాలయ్య, కమలమ్మ, యం. సుజాత, ప్రభాకర్ శెట్టి, యం. రామిరెడ్డి, యం. సూర్యనారాయణ, వేణాచారి, హమీద్ సన్మాన గ్రహీతల్లో ఉన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డిప్యూటీ సి. ఈ. ఒ రామ మహేశ్వర్ రెడ్డి, ఎస్సి అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి నుషిత, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, రిటైర్డు ఉద్యోగులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓకే డీఎస్సీలో రెండు కొలువులు సాధించిన జరీనా బేగం



**లింగాల ,మేజర్ న్యూస్:** చదవాలని ఆకాంక్ష బలంగా ఉన్నప్పుడు అవరోధాన్ని ఎదురొడ్డి విజేతగా నిలుస్తూ మండల కేంద్రానికి చెందిన జరీనా బేగం సమాజానికి మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేందుకు నిర్వహించిన ఓకే డీఎస్సీలో తొలి ప్రయత్నంలోనే రెండు కొలువులను సాధించింది. మండల కేంద్రమైన లింగాలకు చెందిన యండి కరీం,అభేద బేగం దంపతుల కూతురైన జరీనా బేగం స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ మాధ్యమంలో 54.17 మార్కులతో జిల్లా 2వ ర్యాంక్,యస్జిటి (సెకండరీ గ్రేడ్ టీచర్) ఉర్దులో 62.73 మార్కులతో జిల్లా 6వ రాంక్ తో సత్తా చాటింది. యస్ఎ ఉర్దూ విభాగంలో 2 పోస్టులు ఉండడం, అందులో 2వ ర్యాంక్.యస్జిటి లో 16 పోస్ట్ లు ఉండగా అందులో 6వ ర్యాంక్ రావడంతో కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిన్నతనంలోనే తండ్రి అకాల మరణం, తల్లి ఇంటికి పెద్ద దిక్కై వారంతపు సంతలో పుట్నాలను అమ్ముకుంటూ ఎంతో కష్టపడి తమ కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను చదివించింది. కన్నతల్లి, తోడబుట్టిన అన్నల ప్రోత్సాహముతో ఒకేసారి రెండు జాబులను సాధించి చదువు కు పేదరికం అడ్డు కాదు అని నిరూపించి అందరికీ స్ఫూర్తిదాయకం గా నిలిచిందని పలువురు కొనియాడారు. తన చదువు అంతా ప్రభుత్వ పాఠశాలలోనే కొన సాగిందని జరీనా బేగం తెలిపారు. కోచింగ్ తీసుకుని స్తోమత లేక ఇంటి వద్దనే ఆన్లైన్ తరగతుల ద్వారా డీఎస్సీ కి సిద్ధమై తొలి ప్రయత్నం లోనే రెండు కొలువులు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ నిరుపేదల పిల్లలు చదువులో రాణించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ సేవా భవనం నందు లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో, లయన్ డీవీ చారి అధ్యక్షతన లయన్ అనుగొండ శ్రీనివాసులు విజన్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సహకారంతో మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. దాదాపు 50మంది వరకు కంటి చికిత్స కోసం హాజరు కాగా, పరీక్షించి కంటి శస్త్రచికిత్స అవసరం ఉన్న 30 మందిని ఆపరేషన్ కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం ఉంటుందని, మఖ్తల్ ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతోపాటు మాజీ మంత్రి, మాజీ లయన్స్ చార్టర్ ప్రెసిడెంట్ స్వర్గీయ ఎల్లారెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య నిపుణులు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. నేడు మహత్మా గాంధీ జయంతి వేడుకలు, అన్నదానం మక్తల్ మేజర్ న్యూస్ నేడు మహత్మా గాంధీజీ జయంతి పురస్కరించుకుని వాసవీ ఆలయం వద్ద గాంధీ విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామని తెలిపారు దీంతోపాటు అమావాస్య సందర్భంగా అనుగొండ శ్రీనివాసులు సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఉంటుందని, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని డీవీ చారి కోరారు.

## రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా వేరుశనగ పంటపై సస్యరక్షణ చర్యలు

### - ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి సక్రియ నాయక్ మండల వ్యవసాయ అధికారి శ్రీలత



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రతివారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఈ వారము వేరుశెనగ పంటపై సస్యరక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది. అలాగే మండల కేంద్రములో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఎమ్మార్పీ రేట్లకే మందులు విక్రయించాలని ఎక్కువ రేట్లు అమ్మినచో తగిన చర్యలు తీసుకుంటామని ఫర్టిలైజర్ యజమానులను హెచ్చరించడం జరిగింది ఫర్టిలైజర్ ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీలత ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు బిడ్డకు ఓరుగల్లులో ఘన సత్కారం

### - రక్త దాత నవదీప్‌కు సర్టిఫికెట్, జ్ఞాపికలను ప్రదానం చేసిన కేయంసి ప్రిన్సిపాల్, యంజి యం ఆసుపత్రి సూపరింటెండెంట్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి%ొ% అనే మాటను ఇతరులకు చెప్పడమే కాకుండా తాను కూడా పాటించి యువతకు స్ఫూర్తిగా నిలిచిన మహబూబ్ నగర్ కు చెందిన కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థి అశ్విని నవదీప్ ను కేయంసి ప్రిన్సిపాల్, యంజియం ఆసుపత్రి సూపింటెండెంట్ లతో పాటు పలు వైద్యాధికారులు ఘనంగా సత్కరించారు. జాతీయ రక్త దానం దినోత్సవం సందర్భంగా వరంగల్ లోని యం జి యం లో నిర్వహించిన రక్త దాతల అభినందన సభలో గత నాలుగేళ్లలో వరుసగా పది సార్లు రక్త దానం చేయడంతో పాటు రక్త దాన శిబిరాలు నిర్వహించి రక్త యూనిట్లను సేకరించిన మెడికల్ విద్యార్థి అశ్విని నవదీప్‌ను కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాం కుమార్ రెడ్డి, యం జి యం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్. మురళీ, డాక్టర్ సి.హెచ్.మురళీ, ఆర్‌యంఓలు డాక్టర్ మురళీ, డాక్టర్ అంబిశ్రీనివాస్, అడిషనల్ ఆర్ యం ఓ డాక్టర్ శశి కుమార్, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ ఆశాదేవిలు దుశ్శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నవదీప్ ను స్ఫూర్తి గా తీసుకొని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేయాలని కోరారు. కాగా రక్త దాత అశ్విని నవదీప్ మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్న ఓ నిండు ప్రాణాన్ని కాపాడాలంటే, వారికి అవసరమయ్యే రక్తం చాలా ప్రధానమైనదని అలాంటి రక్తాన్ని దానం చేయాలనే సిద్ధాంతాన్ని నమ్ముకుని, ఇప్పటివరకు పది మార్లు రక్తదానం చేశానన్నారు. అలాగే అందరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణం దానం చేయాలని ఈ సందర్భంగా నవదీప్ పిలుపు నిచ్చారు.

## 1996-97 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలో జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు 1996-97 పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట కలిసి ఆనందంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తోటి స్నేహితుల బాధలను సంతోషాలను పంచుకున్నారు నరహరి అనే పూర్వ విద్యార్థి చనిపోవడంతో అతని ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది అనంతరం అందరూ కలిసి స్వచ్ఛందంగా డబ్బులు చెమకూర్చుకొని తోటి స్నేహితులు ఎవరు ఆపదలో ఉన్న ఆదుకునే విధంగా నేటి నుంచే తమకు తోచిన సహకారం అందించాలని నిర్ణయించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీను. రామేశ్వర్. గౌరీ శంకర్. ఖాజావాలి. రవి. పాండు రంగయ్య గౌడ్. సత్యనారాయణ. మహబూబ్ ఆలీ. మబ్బుల్. రామకృష్ణ. యాదయ్య. కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

### డీఎస్సీ ఫలితాల్లో జిల్లా టాప్ రెండు ర్యాంకులు లింగాల వాసులకే

### ఉర్దూ మధ్యమంలో ఉన్న రెండు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు వీరికే





**లింగాల, మేజర్ న్యూస్:** డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబరుచుతూ జిల్లా తొలి టాప్ రెండు ర్యాంకులు సాధించి ఉర్దూ మాధ్యమంలో ఉన్న రెండు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను లింగాల వాసులే దక్కించుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకం. మండల కేంద్రమైన లింగాలకు చెందిన ఆఫ్రిన్ జాబిన్ సత్తా చాటుతూ స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉర్దూ విభాగంలో 56.20 మార్కులు సాధించి జిల్లాలోని మొదటి ర్యాంకు సాధించింది. అదేవిధంగా లింగాలకు చెందిన కరీం అబేదాబేగం దంపతుల కూతురైన జరీనా బేగం ప్రతిభ కనబరుచుతూ స్కూల్ అసిస్టెంట్ (సాంఘిక శాస్త్రం) ఉర్దూ మధ్యమంలో 54. 17 మార్కులు పొంది జిల్లా రెండవ ర్యాంకు సాధించింది. జరీనా బేగం ఎస్జిటీలోను కొలువు సాధించడం విశేషం. చదువులో రాణించి జిల్లాలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన కొలువులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిన ఆఫ్రిన్ జాబిన్, జరీనా బేగం లను పలువురు అభినందించారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం.



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: షి టీమ్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మంగళవారం రోజు ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థులకు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, అమ్మాయిల వేధింపులకు గురైతే ఏం చేయాలి, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ చట్టాలు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై చలో కామారెడ్డి : విష్ణువర్ధన్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల్ నారాయణపేట జిల్లా భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చలో కామారెడ్డి రైతాంగ సమస్యలపై బహిరంగ సభ వరంగల్ డిక్లరేషన్ను త్వరగా అమ్ములు పరచాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం సందర్భంగా ఒక గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరుగుతున్న సందర్భంగా అన్ని జిల్లాల రైతులు పాల్గొనే రాష్ట్రంలోనే అత్యధికంగా రైతులు పాల్గొంటున్న సందర్భంగా మనం కూడా పాల్గొందాం మన ప్రాంత సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి రైతు సదస్సులో నిర్వహించడానికి నారాయణపేట ప్రాంత సమస్యలు కూడా తెలుపుదాం ఈ ప్రాంతానికి సాగునీరు అందించడానికి దృష్టి సాధించుదాం ఎత్తిపోతల పథకం వెంటనే అమలు చేసి ఈ ప్రాంతానికి సస్యశ్యామలంగా చేద్దాం ధన్వాడ మండల రైతుల సమావేశం సందర్భంగా ముఖ్య వక్త విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వె%శీ%కోబ జిల్లా ఉపాధ్యక్షులు శాసమల బాలప్ప పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప పట్టణ ఉపాధ్యక్షుడు రంగు విశ్వనాథ్ రెడ్డి బాపనపల్లి రాము కళ్ళప్ప ఉట్కూరు మండల కార్యదర్శి ఓబులాపురం మైపాల్ రెడ్డి గోపాల్ రెడ్డి సింగారం నరసింహులు తదితర రైతులు పాల్గొనడం జరిగినది.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ధన్వాడ యందు చదువుతున్న రజిత బైపిసి సెకండియర్ జిల్లాస్థాయి కుస్తీ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎన్నిక అయినందున నారాయణపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సుదర్శన్ రావుచే సన్మానింపబడింది ఆమే రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో స్వర్ణ పథకాలను సాధించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన అన్నా చెల్లెలు





**తెలకపల్లి మేజర్ న్యూస్:** ఇటీవల డీఎస్సీ పరీక్షలలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎన్నికైన అన్నా చెల్లెలు. మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లికి చెందిన ప్రవీణ్ కుమార్, శైలజ లు ఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయ్యారు. ఈ గ్రామానికి చెందిన మరో ముగ్గురు కూడా కర్ని రవికుమార్ వేముల శేఖర్ కడుక్కుంట్ల రాజ మహేందర్ రెడ్డిఉపాధ్యాయులుగా సెలెక్ట్ అయ్యారు. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన ఐదు మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రాగా ప్రస్తుతం కూడా ఐదు మందికి ఉద్యోగాలు వచ్చాయి. రవికుమార్ అనే వ్యక్తికి జిల్లా మొదటి ర్యాంకు రావడం తో అందరూ ప్రశంసలు అందుకుంటున్నారు, మండల కేంద్రానికి చెందిన రమేష్ అనే వ్యక్తి స్కూల్ అసిస్టెంట్లు జిల్లా రెండో ర్యాంకు సాధించారు. స్వాతి అనే మహిళకు కూడా 22వ ర్యాంకు రావడం జరిగింది.

### ఎంఈఓ ను సన్మానించిన మార్చంట్ అసోసియేషన్ సభ్యులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన విద్యాధికారిగా నిజాముద్దీన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం మండల మార్చంట్ అసోసియేషన్ సభ్యులు ఎంఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని విద్యాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల మార్చంట్ అసోసియేషన్ సభ్యులు జి. నరసింహ శెట్టి, మహాదేవ్, అభయ్ కుమార్, వెంకటేష్, విశ్వనాథ రెడ్డి, హెచ్ఎం తాయప్ప ,ఉపాధ్యాయలు శ్రీనివాస్, శరణప్ప, శివరాజప్ప, అజయ్ ,రాఘవేంద్ర ,సిఆర్పి అమీన్ రెడ్డి, ఐఈఆర్పి నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి హైదరాబాద్ నుంచి నారాయణపేట వరకు స్పెషల్ బస్సులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా, పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు దసరా పండుగ సందర్భంగా నేటి నుండి పాఠశాలలకు సెలవు ఇవ్వడం వలన నారాయణపేట డిపోకు సంబంధించి హైదరాబాద్ నుంచి నారాయణపేట వరకు స్పెషల్ బస్సులు ఈ రోజు నుండి ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సులు నడపబడునట్లు నారాయణపేట బస్ డిపో మేనేజర్ లావణ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే ఈ నెల 13 నుండి 15 వరకు నారాయణపేట నుండి హైదరాబాదుకు స్పెషల్ బస్సులు నడపబడునని కావున ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించు కోగలరని కోరారు.

### ట్రాఫిక్ ఉల్లంఘనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ: ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ ఉల్లంఘన దారులు మద్యపానం సేవించి వాహనాలు నడిపేవారు, వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేనివి, వాహనాలకు సరైన పత్రాలు ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వారిపై, త్రిబుల్ రైడింగ్, వితౌట్ హెల్మెంట్, మైనర్ డ్రైవింగ్ చేసే 21 వాహనాలను ఆర్టీవో రాసి పంపియడం జరిగిందని వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను తీసుకొని ఆర్టీవో దగ్గర చూపించి తమ వాహనాలను తీసుకువెళ్లలని వాహనదారులకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ఐ గాయత్రి, ఏఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవకు పాటుపడాలి



**కోస్గి మేజర్ న్యూస్:** మనవసేవకు మించిన సేవ మరొకటి లేదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణ గౌడ్ అన్నారు. మంగళవారం పాఠశాల సహాయకుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పుస్తకాలను పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అందించారు. పాఠశాల నుంచి హాజరు అయ్యే పదిమందికి పైగా విద్యార్థులకు వితరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మానవ జన్మలో సేవకు మించిన తృప్తి దేనిలో లభించదు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో అపారమైన మేధస్సు ఉంటుందని, వారికి ప్రోత్సాహం అందిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులకు మెటీరియల్ వితరణ చేసిన వినోద్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమ మహేశ్వర్ రెడ్డి, కృష్ణమూర్తి, రాములు, సాయప్ప, మాధవి, గంగావతి పాల్గొన్నారు.

### పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన అప్పంపల్లీ రఘు %ం/శీ% హన్మంతు, వయస్సు:34 సంవత్సరాలు, కులం: బోయ 14 సంవత్సరాల క్రితం అప్పంపల్లి సంధ్య తో వివాహం అయినది. వారికి ఒక కూతురు సంతానం కలదు. వారిద్దరు మంచిగానే ఉండేవాళ్లు కానీ గత ఇరవై రోజుల క్రితం వారికి సంసార విషయంలో గొడవ జరగడం వల్ల ఆమె తన పుట్టింటికి వెళ్ళిపోయింది. తన భార్య తిరిగి సంసారానికి (కాపురానికి ) రాలేదని అని కలతచెంది తేదీ:24.09.2024 నాడు అందాజ ఉదయం 08:00 గంటల సమయంలో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి బాధ పడడం చూసి, అదే గ్రామానికి చెందిన రాజు మరియు ఇతరుల సహాయంతో బాలాజీ న్యూరో ఆసుపత్రి కి తీసుకొనిపోయినారు, అక్కడి డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని వెల్నెస్ (%ఔవశ్రీశ్రీఅవం%) ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ తేదీ 30.09.2024 నాడు రాత్రి అందజ 11 గంటలకు మరణించినాడు. తన భార్య పిర్యాది పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సి కురుమయ్య తెలిపారు.

# ముందస్తుగా బతుకమ్మ సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు దసరా సెలవులు ప్రారంభం దశలో బాలికలు బతకమ్మ పండుగను సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి బతకమని ఏర్పాటు చేసుకొని బాలికలు బొడ్డెమ్మ కొట్టి పాటలతో అందరినీ ఆకట్టుకొని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ ఉపాధ్యాయులు భాస్కర్ అశ్విని కుమార్, లక్ష్మి, కళ్యాణి, అంగన్వాడి చంద్రకళ తదితరులున్నారు



**అమరచింత, మేజర్‌న్యూస్:** రానున్న బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ముందస్తుగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రతి ఏటా బతుకమ్మ సంబరాలను సాంప్రదాయంగా రంగురంగు పూలతో బతుకమ్మను అలంకరించి విద్యార్థులు బొడ్డెమ్మలతో ఆటపాటలతో ఆనందోత్స వాలతో పాఠశాల విద్యార్థులు సంబరాలను ఘనంగా జరుపుకొనుచున్నారు. అందులో భాగంగానే ఈరోజు మండలంలోని అన్ని పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం బండారి సునీత, అనురాధ, వరలక్ష్మి, వైదూర్యమ్మ, అగ్రిప్ప, దోమ శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## దేవరకద్ర తపోవన్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర లోని తపోవన్ హై స్కూల్ లో బతుకమ్మ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి బంతిపూల తోటి బతుకమ్మ సంబరాలను పాటలు పాడుకుంటూ ఘనంగా నిర్వహించడం జరిగింది.అని. పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్‌రెడ్డి, తెలిపారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు, అమీర్, అనురాధ, ఉమ, అపర్ణ, సబీహా, పావని, కల్యాణి, స్వప్న, శిరీష, భార్గవి, గౌతమి, కరిష్మా, రీతు, కనీస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా విద్యార్థుల బతుకమ్మ సంబరాలు



**వెల్దండ. మేజర్ న్యూస్.** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రభుత్వ. ఐకాన్ ప్రైవేటు పాఠశాలలో మంగళవారం విజయదశమి పండగ పురస్కరించుకో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పువ్వులతో బుడ్డమ్మలు పేర్చి బతుకమ్మ ఆటలు ఆడారు. పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మలను సమీపంలోని చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కొన్నూరు హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



మదనాపురం మేజర్ న్యూస్: మదనాపురం మండల కేంద్రంలోని కొన్నూరు %. ౹ా. ఎ. ాౕ%. హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. దసరా సెలవులు ప్రారంభం దశలో బాలికలు బతకమ్మ పండుగను సాంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు సాంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి బతకమని ఏర్పాటు చేసుకొని బాలికలు బొడ్డెమ్మ కొట్టి పాటలతో అందరినీ ఆకట్టుకొని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం. నాగరాజు ఉపాధ్యాయులు మోహనబాబు, సురేష్, వీరేష్, రమేష్, అలీం, గోపాల్, విద్యాకమిటి చైర్మన్ అర్చన, ప్రైమరీ స్కూల్ చైర్మన్ రమాదేవి, ఫ్రెండ్స యువజన సంఘం సభ్యులు కాకి మహేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రైట్ గ్రామర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**మహబూబ్ నాగర్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రం మర్లు లోని బ్రైట్ గ్రామర్ పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులు ఘనంగా బతుకమ్మ వేడుక నిర్వహించారు .పాఠశాల ఆవరణలో రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు, తల్లిదండ్రులు బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు . విద్యార్థుల నృత్య కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జైన రాఘవేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఓం ప్రకాష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురాలు ఆడి పాడిన చిన్నారులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలను శ్రీ లక్ష్మీ కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు పాఠశాలలకు దసరా సెలవుల ముందు రోజైనా మంగళవారము విద్యార్థినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేసుకుని అలంకరించుకొచ్చారు. సంప్రదాయం పద్ధతిలో బతుకమ్మలకు పూజలు నిర్వహించి, బతుకమ్మ ల చుట్టూ వివిధ రకాల బతుకమ్మ పాటలతో సాంప్రదాయ నృత్యాలతో ఆడి, పాడారు. చిన్నారుల వస్త్ర వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరము బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సుజాత మోడల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి పూజలు నిర్వహించి, బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరంబతుకమ్మను దుందుభి వాగులో వదిలారు. ఈ సందర్భంగా ఆనందోత్సాహాలతో బతుకమ్మ పాటలు పాడుతూ ముత్యాలు చేస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ శివప్రసాద్, పాఠశాల డైరెక్టర్ సువర్ణ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కొత్తపల్లి మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలం పెద్దాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మ పేర్చి పసుపుతో చేసిన గౌరమ్మకు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ జానపద పాటలకు బతుకమ్మ, కోలాటాలు ఆడారు. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న డిగ్రీ విద్యార్థులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పిజి మరియు డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ ఆద్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో వివిధ రకాల పూలతో కళాశాల విద్యార్థినిలు బతుకమ్మలను అందంగా తయారు చేశారు. అనంతరం గౌరమ్మ లను తయారుచేసి బతుకమ్మలకు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పండుగ యొక్క విశిష్టత గురించి అధ్యాపకులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆటపాటలతో సంబరాలు జరిపారు. విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ఆవరణలో గల నీటి కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళ అధ్యాపకులు వనిత, ఉమాదేవి ,శైలజ ,ఆశా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయ మేలవింపుగా జరిపే పండుగ బతుకమ్మ పండుగ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు భారత దేశ అంతర్భాగమైన మన తెలుగు రాష్ట్రం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల మేళ్లవింపుగా జరిపే బతుకమ్మ పండగ సంబరాన్ని బాల బాలికలు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ ఉపాధ్యాయులు ప్రతాప్, రాజేందర్, సుధాకర్, రంజిత్ కుమార్,జగదీశ్వర చారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, రాజ్యలక్ష్మి, దివ్యభారతి,కవిత, మునీశ్వరి, విద్యార్థులకు గైడ్ టీచరుగా వ్యవహరించి బతుకమ్మను తీర్చిదిద్దడానికి సహకరించిన వారిలో ఉన్నారు.



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. బతుకమ్మల చుట్టూ బొడ్డెమ్మ వేస్తూ పాటలు పాడుతూ ఉల్లాసంగా గడిపారు విద్యార్థులు కోలాటాలతో ఆకట్టుకున్నారు. అనంతరం బతూకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ, లోకమ్మా, జ్యోతి లక్ష్మి, వనజ, భాగ్య లక్ష్మి, రాధా రాణి, సువర్ణ, రాధికా బాయి నారాయణమ్మ, రాజేశ్వరి మరియు బాలికలు పాల్గొన్నారు.

## శ్రీసాయి స్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీసాయి స్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలికలు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మలకు కరస్పాండెంట్ సాయిలీల పూజలు చేశారు. అనంతరం బాలికలు బతుకమ్మల చుట్టూ బతుకమ్మ ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకున్నారు. మహిళా టీచర్ల బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప ఉపాద్యాయులు అమీనా, హెచ్.నర్సింహా, సునీల్ రెడ్డి, సురేందర్ గౌడ్,రాధ కిషన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్జాపూర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు..



కోస్గి మేజర్ న్యూస్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేసుకునే బతుకమ్మ ఉత్సవాలు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల చివరి రోజు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు చేరువ చేసి వారిలో సృజనాత్మకతను పెంపొందించాలని అన్నారు. తెలంగాణ సంప్రదాయ వేడుకలలో బతుకమ్మకు విశిష్ట స్థానం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో,నృత్యాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకుని, స్థానికంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్దిరాములు, త్రిగుణాకర్, వార్ల మల్లేశం,భీమయ్య, సంతోష్, పాషా, మల్లయ్య, రాజమణి, శిరీష పాల్గొన్నారు.

### పాఠశాలల్లో పూల పండుగ



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగను మంగళవారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా పూలపండుగను సంబురంగా జరుపుకున్నారు. పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో చివరి రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శివరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో రకరకాల ఆకృతులతో బతుకమ్మలను పేర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శివరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంతమ్మ,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రామచందర్, మాజీ ఉపసర్పంచ్ నల్లె నర్సప్ప, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, రమేష్ , నర్సింహులు, ఖాసిం అలీ, పద్మాలత దేవి, తహనీయా జహాన్, శరణబసవ, భాగ్య, ప్రియాంక ,సుప్రజా, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, బాలరాజ్, రాజు, నాగప్ప, మహదేవ్, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24న ఎంవిఎస్‌లో అంతర్జాతీయ సదస్సు

### - పోస్టర్ను విడుదల చేసిన ప్రిన్సిపల్ పద్మావతి

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ( స్వయం ప్రతిపత్తి) తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఈనెల 24న "డాక్టర్ కపిలవాయి లింగమూర్తి సాహిత్యనుశీలనం'అంశంపై ఒకరోజు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.పద్మావతి విడుదల చేశారు. కార్యక్రమానికి సదస్సు సంచాలకులు డాక్టర్ కె .కృష్ణమూర్తితో పాటు డాక్టర్ సురేష్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సత్యనారాయణ గౌడ్, డాక్టర్ సాంబశివరావు తెలుగు విభాగ అధ్యాపకులు డాక్టర్ రాఘవేంద్రరావు, సుభాషిణి, డాక్టర్ స్వరూప డాక్టర్ స్వప్న భువకర్, గోవర్ధన్, శ్రీ మారెప్ప, జనార్ధన్ పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సీ రెడ్డి మెమోరియల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పేట నియోజకవర్గం శాసనసభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొని కాసేపు బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని అందరినీ అలరింపచేశారు. బతుకమ్మ దసరా నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నీలి శ్రీనివాసులు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నూతన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా నీలి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్ గ్రంధాలయ చైర్మన్ కు బుద్ధుని విగ్రహాని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కు నూతన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రీమన్నారాయణ, మహేష్, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి.కోటేష్, రంజిత్, ఈశ్వర్, జనార్దన్ రెడ్డి, క్రాంతి, దౌలు, వడ్డేకృష్ణ, రాంచందర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగులోలో ఉన్న ఎంట్రీలను సర్వీసు రిజిస్టర్లలలో నమోదు చేయాలి

### - డీఈఓకు పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు

### -టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** సుదీర్ఘ కాలంగా జిల్లాలోని అనేక మండలాల్లో ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లలో వార్షిక ధ్రువీకరణ, వార్షిక హెచ్చింపులు, సంపాదిత సెలవులు, సాధారణ నిధి బదిలీ, పదోన్నతులు, తదితర నమోదు లను చేయకుండా ఉన్నట్లు మా దృష్టి కి వచ్చింది. దీనివల్ల ఎప్పటికప్పుడు అన్ని ఎంట్రీలు చేయకుండా ఉన్నందువల్ల భవిష్యత్తులో, ఉద్యోగ విరమణ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయి. డీఈఓ రవీందర్ ద్వారా జిల్లాలోని అందరు డ్రాయింగ్ ఆధికారులకు సర్వీసు రిజిస్టర్లు దసరా సెలవులు ముగిసే లోగా అప్డేట్ చేయవలసిందిగా సూచనలు ఇవ్వవలసిందిగా మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యామ్ బాబు, రమాకాం త్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, హన్వాడ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, హన్వాడ మండల ప్రధాన కార్యదర్శి పర్వతాలు, గండీడు అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

## జీవనోపాదులు పెంపొందించుకొని జీవితంలో పేదలు ఆర్థికంగా ఎదగాలి

### - డిఆర్డిఓ చిన్న ఓబులేష్





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మహిళలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని ప్రతి సభ్యురాలుకు వివరించారు మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో జ్యోతి మహిళా సంఘం లోని సభ్యురాలు నీలం లలిత భర్త వెంకటేష్ యాదవ్ కు గ్రామీణ అభివృద్ధి సంస్థ– స్త్రీ నిధి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి పథకంలో 14 రకాలు ఉన్నాయి ఇందులో ఒక కార్యక్రమం ద్వారా శివాయ రిషి కోడి పిల్లల పెంపకం ను రెండు లక్షల 50 వేల రూపాయలు రుణం ద్వారా ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని డిఆర్డిఓ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆదుకునేందుకు అనేక రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ జీవనోపాదులను అభివృద్ధి మార్గంలో సభ్యురాలు మార్పుతో పాటు వివిధ రుణాలను సద్వినియోగం చేసుకొని గ్రామంలో ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.. ప్రతి మహిళ వ్యాపారంలో రాణించేందుకు మెలకువలను పాటించాలని ఆయన కోరారు తెలకపల్లి మండలం లోని శ్రీనిధి రుణాలు టార్గేటు నాలుగు కోట్ల యాభై మూడు లక్షలు రూపాయలు 603 స్వయం సహాయక సంఘాలకు టార్గెట్ ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు సాధించినది 68 స్వయం సహాయక సంఘాలకు 212 సభ్యురాళ్లకు వివిధ జీవనోపాదుల కొరకు రెండు కోట్ల 30 లక్షలు రూపాయలు రుణాలు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు అడిషనల్ డిఆర్డిఓ లక్ష్మీనారాయణ. ఆర్ఎం శ్రీనిధి మహేంద్ర కుమార్ డీపీఎం లు వెంకటేష్ ఫైనాన్స్. అరుణ దేవి .బ్యాంకు లింకేజ్. బి నిరంజన్ ఏపిఎం. సుక్కునయ్య సిసి వివోఏ వెంకటమ్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు మంజుల కార్యదర్శి మంజుల కోశాధికారి సంధ్య .భామిని. మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి లో 14 పథకాలు అమలు 1) న్యూ ఎంటర్ప్రైజెస్ 2).స్కూలు పిల్లలకు స్టిచ్చింగ్ సెంటర్ 3).మిల్చి అనిమల్స్ డైరీ 4).బ్యాక్ అండ్ పౌల్ట్రీ కోళ్ల పెంపకం 5).మదర్ యూనిట్ (చిన్న కోడి పిల్లల పెంపకం).6). మొబైల్ ద్వారా ఫిష్ డీటెయిల్స్ షాపు.7) మిల్క్ పార్లర్ 8).మీసేవ 9). ఈవెంట్ మేనేజ్మెంట్ 10. జీమండల స్థాయిలో క్యాంటీన్ 11).సోలార్ యూనిట్ 12 .ప్లాస్టిక్ వేస్టేజీ సెంటర్ 13).ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 14.కస్టమర్ హైరింగ్ సెంటర్ ట్రాక్టర్ సహాయంతో 2000 రాజశ్రీ చిన్న కోడి పిల్లలు పెంపకం

## 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ పరీక్షలు నిర్వహించాలి

### - పరీక్షలకు అవసరమైన గ్లూకోమీటర్లు స్ట్రిప్ ల కొనుగోలుకు ప్రతిపాదనలు పంపండి

### - సంక్రమిత.. అసంక్రమిత వ్యాధులను నివారిద్దాం

### - జిల్లా వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 30 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన వారందరికీ డయాబెటిస్ పరీక్షలు నిర్వహించే విధంగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య అధికారులతో సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల గుర్తింపు, నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. 30 సంవత్సరాల వయస్సు అయిన వారందరికీ డయాబటిస్ పరీక్షల నిర్వహణకు అవసరమైన గ్లుకో మీటర్లు, స్ట్రిప్ ల కొనుగోలుకు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించే విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. వారం రోజుల నుండి దగ్గు ఉండి జ్వరం, బరువు తగ్గడం వంటి అనుమానితులను ప్రాథమిక వైద్య కేంద్రంలో స్పూటం పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారానికి 50 చొప్పున క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించే విధంగా లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, డిప్యూటీ వైద్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాంచందర్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవళిక, డా. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు వనపర్తి నుండి ఎంజీబీఎస్‌కు 10 ప్రత్యేక బస్సులు : డిపో మేనేజర్ వేణుగోపాల్



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్ :** బతుకమ్మ,దసరా పండగల నేపథ్యంలో ప్రజలకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా తేదీ1/10/ 24 నుండి 11/10/24 వరకు ప్రతిరోజు 10 ప్రత్యేక బస్సులు ఎంజీబీఎస్ నుండి వనపర్తికి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అలాగే వివాహాది శుభకార్యములకు వివాహ విహారయాత్రలకు సురక్షితమైన మరియు సుఖవంతమైన ప్రయాణంతో అతి తక్కువ అద్దెతో ఆర్టీసీ బస్సులు నడపబడునని అలాగే ప్రతి బుకింగ్ పై 10% రాయితీ ఇవ్వబడును అని తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి సహకరించగలరని కోరారు

## విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రికి సోయి లేదా?

### - రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం అత్యంత దురదృష్టకరం!

### - విద్యా శాఖ మంత్రి పదవికి ఏ ఒక్క ఎమ్మెల్యేకు అర్హత లేదా?

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం సోయి లేదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు.మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ చిన్నా భిన్నంగా తయారైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కనీసం విద్యా శాఖకు మంత్రిని కూడా నియమించలేని స్థితిలో ముఖ్య మంత్రి ఉండడం సిగ్గుచేటన్నారు.విద్యా శాఖ మంత్రి లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండడం అత్యంత దురదృష్టకరమన్నారు. విద్యా శాఖ మంత్రి పదవికి రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే కు అర్హత లేదా? అని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757